నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం 03
ఏప్రిల్ 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు


# ఉదయగిరి గడ్డపై" మరో యువ" కెరటం

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా"అనిల్ కుమార్ రెడ్డి"
### - వైకాపా, టిడిపిలకు దీటుగా సై అంటున్న"సోము"
### - కలిగిరిలో అంబరాన్నింటిన సంబరాలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఉదయగిరి నియోజకవర్గం కంచుకోట ఉండేది. ఇక్కడ నుండి అనేకమంది కాంగ్రెస్ పోటీ చేసి సత్తా చాటారు. అయితే రాష్ట్ర విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఘోర పరాభవాన్ని మూట కట్టుకుంది. కానీ కాలం ఎల్లకాలం ఒకే లాగా ఉండదు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ, ప్రస్తుత పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల సారథ్యంలో తిరిగి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు నడుం బిగించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను మంగళవారం ఆమె ప్రకటించారు. దీంతో ఉదయగిరి నియోజకవర్గం నుండి మరో యువ కెరటాన్ని బరిలోకి దింపారు. డాక్టర్ సోము అనిల్ కుమార్ రెడ్డి పేరును ఆమె వెల్లడించారు.

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా"డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి"**

ఉన్నత ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ సోము అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. రాజకీయాల్లోకి వచ్చిన అనతి కాలంలోనే ఆయనకు అవకాశం దక్కడం పట్ల సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలానికి చెందిన అనిల్ కుమార్ రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ లో వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు. అయితే సొంత నియోజకవర్గ అభివృద్ధి తో పాటు, పేద ప్రజలకు సేవలు అందించాలన్న లక్ష్యంతో ఆయన ఏడాది క్రితం జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన నాటి నుండి నియోజకవర్గం పై దృష్టి సారించారు. ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. తనకు ఒక్క అవకాశం కల్పిస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన పేర్కొంటున్నారు.




**పేరు : సోము. అనిల్ కుమార్ రెడ్డి.**
**పోటీ : ఉదయగిరి నియోజకవర్గం.**
**పార్టీ : కాంగ్రెస్.**
**తండ్రి : సోము. చౌడారెడ్డి.**
**తల్లి : సోము. సుశీల.**
**చదువు : డిగ్రీ.**
**పుట్టిన ఊరు : కలిగిరి, ఉదయగిరి నియోజకవర్గం.**
**వృత్తి : రియల్ ఎస్టేట్.**

**- వైకాపా, టిడిపిలకు దీటుగా సై అంటున్న" సోము"**

ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, టిడిపి అభ్యర్థిగా కాకర్ల సురేష్ పోటీ పడుతున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా డాక్టర్ సోము అనిల్ కుమార్ రెడ్డి కూడా బరిలోకి దిగారు. దీంతో ఇక్కడ త్రిముఖ పోటీ జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా ఉన్న ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు తిరిగి కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మేధావులు అంచనా వేస్తున్నారు. కాగా ఎన్నికల్లో ముగ్గురు కొత్త అభ్యర్థులు కావడం గమనార్హం.

**- కలిగిరి లో అంబరాన్ని అంటిన సంబరాలు**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సోము అనిల్ కుమార్ రెడ్డి సొంత ఊరు కలిగిరి కావడంతో ఆయన అభిమానుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఇవ్వడంతో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల ప్రచారం 'షో' అదిరింది..

### - నారాయణపై వెల్లువలా కురిసిన పూలవర్షం
### - అడుగుడుగునా మంగళహారతులతో మహిళల బ్రహ్మరథం
### - భారీ గజమాలలు, సత్కారాలతో అపూర్వ స్వాగతం
### -ప్రచార రథంపై విక్టరీ సింబల్ తో ముందుకు సాగిన నారాయణ
### -జై నారాయణ.. జై టీడీపీ అంటూ హోరెత్తిన నినాదాలు
### -టీడీపీతోనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు
### - మాజీ మంత్రివర్యులు, టీడీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం


2లో...

## పోలింగ్ అధికారులకు శిక్షణ తప్పనిసరి

### ఎన్నికల శిక్షణకు గైర్హాజరైతే కఠిన చర్యలు
### - శిక్షణకు హాజరైన అధికారులు మాత్రమే పోలింగ్ విధుల్లో పాల్గొనాలి
### - పిఓలు, ఏపీవోలు 100 శాతం హాజరయ్యే బాధ్యత ఆర్వోలదే
### - చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయండి
### - ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలపై దృష్టిపెట్టండి
### - జిల్లా కలెక్టర్ హరి నారాయణన్


2లో...

## తండ్రి గెలుపు కోసం అలుపెరగని పోరాటం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** తండ్రి గెలుపు కోసం అలుపెరగని పోరాటం చేస్తూ రామచంద్రపురం లోని ప్రతి ఇంటికి వెళ్లి తండ్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పోరాటం చేస్తానని నల్లపరెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలో ని రామచంద్రపురం 20 అవార్డులు చైర్ పర్సన్ సుప్రజా మురళి వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారం ప్రతి గడపలో బ్రహ్మరథ పట్టారు. తండ్రి గెలుపు కోసం కనిపించిన ప్రతి ఒక్కరు ప్రాధేయపడుతూ ఓటు తన తండ్రికి వేయాలని తెలిపారు. చైర్పర్సన్ సుప్రజా మురళి మాట్లాడుతూ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి గురించి ప్రతి గడపలో వివరించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు గ్రామంలో ఘనంగా స్వాగతం పలుకుతూ

మిగతా 2లో

# ఎన్నికల ప్రచారం'షో' అదిరింది..

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని 39 వ డివిజన్ మూలాపేట, అలంకార్ సెంటర్, చమ్మండివారితోట, తదితర ప్రాంతాల్లో మంగళవారం మాజీ మంత్రి, టీడీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ నిర్వహించిన ఎన్నికల ప్రచారం అదిరింది. నారాయణపై వెల్లువలా పూలవర్షం కురిసింది. ఎటుచూసిన జన ప్రభంజనంలా అభిమానం వెల్లువెత్తింది. నారాయణకు పార్టీ నేతలు, ప్రజలు గజామాలలతో, దుశ్శాలువాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగుడుగునా మంగళహారతులతో నారాయణకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన విక్టరీ సింబల్‌ను చూపుతూ ఎన్నికల వాహనంపై ఆయన ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు అభివృద్ధే.. ప్రధాన అజెండాగా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు చంద్రబాబు నాయకత్వంలో అహర్నిశలు పనిచేస్తామని



ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే మాలక్ష్యం. ఎమ్మార్పీఎస్ నేతలు

వింజమూరు మేజర్ న్యూస్ ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన ఎన్డీఏ కూటమికే ఎమ్మార్పీఎస్ మద్దతు...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరక ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులోని కాకర్ల కేంప్ ఆఫీస్ నందు ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఉదయగిరి బిట్ టూ ఇన్చార్జీ గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ఆద్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి మరియు నియోజకవర్గంలోని మండల నాయకులతో కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ కలసి శాలువాతో ఆయనను సత్కరించారు అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ స్థాయిలో మీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని ఎన్డీఏ కూటమి కే మా మద్దతూ.....,

ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ,పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న ఎన్డీఏ కూటమికే ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని అందుకు ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించుకునే భాద్యత ప్రతీ మాదిగ బిడ్డకు ఉందని...ఎస్సీ వర్గీకరణ విషయంలో నేనున్నాను అని ముందుకు వచ్చిన ఎన్డీఏ కూటమి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాదిగలకు సంక్షేమ ఆర్థిక రాజకీయ రంగాలలో అండగా ఉంటానని ఇచ్చిన హామీ ఒక బలమైన సంకేతాన్ని ఇచ్చిందని అందుకు ఎన్డీఏ బలపరచిన అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే మాదిగల గెలుపుగా మనం అడుగుల వేయాలి ఏదైతే గత ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలకు చేసిన మోసం అంతా ఇంతా కాదని గత నెల 30 తేదీన గుంటూరులో జరగవలసిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇలాంటి వ్యక్తినా మనం గెలిపించాల్సింది ఇప్పటికైన మాదిగలు గమనించి మన వర్గీకరణ కొరకు అడుగులు వేసే..కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గంలోని



ప్రతి మాదిగ బిడ్డ ఎస్సీ వర్గీకరణతో మన భవిష్యత్ మారబోతుంది గనుక పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించి మన ఎస్సీ వర్గీకరణ సహకారానికి అడుగుల వేయించాలని వారు కోరారు అదేవిధంగా ఏప్రిల్ 7 వ తేదీన గుంటూరులో జరిగే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండలాల నుండి మరియు ఉదయగిరి నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో తరివచ్చేల చూడాలని ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు గొల్లపల్లి మోహన్ రావు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోసాల సుధాకర్ మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు వడ్లపల్లి క్రిష్ణయ్య మాదిగ,ఎం మాల కొండయ్య,కొండాపురం,కలిగిరి,వింజమూరు,దుత్తలూరు,జలదంకి,సీతారామపురం,మండాల ఇన్చార్జీలు అధ్యక్షులు నందిపోగు వెంగళరావు మాదిగ,మల్లెల తిరుమలేశు,కె కిరణ్ మాదిగ,బొర్రా వెంగళరావు మాదిగ,గోచిపాతల ఆనంద్ మాదిగ,బర్రె అర్జున్,గొల్లపల్లి చిన పెంచలయ్య మాదిగ, గంగపట్ల నాగరాజు,కె రత్తయ్య,జి జానకుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆశీర్వాదాలు కావ్య గెలుపు.

## 19వ వార్డులో ప్రజలు అదరహెూ.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి 19 వార్డులో గడపగడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తున్నారు 19వ వార్డు ప్రారంభం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకం దిద్దిన విజయీభవ అని మహిళలు అని ఆశీర్వదించడం అందర్నీ ఆకట్టుకో విశేషం. కావలి పట్టణంలో కావ్యకృష్ణారెడ్డికి రోజురోజుకీ ప్రజాబలం పెరుగుతుంది అనే అందుకు నిదర్శనం మంగళవారం జరిగిన కార్యక్రమమే అని విశ్లేషకులు భావిస్తున్నారు. కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించేందుకు ప్రయాణం మరియు 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు అలాగే మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని అలాగే ఆస్తి హక్కుల మహిళలకు సమాన భాగం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని ఆయన తెలిపారు. అలాగే రేషన్ కార్డులు ఇల్లు ఇళ్ల స్థలాలు మహిళలకు పేరిట ఇచ్చింది కూడా తెలుగుదేశం పార్టీ అని అలాగే డ్వాక్రా వ్యవస్థకు రూపు కల్పన చేసి మహిళలు ఆర్థికంగా దిశగా దేశానికి



మార్గదర్శనం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని గెలిపించాలని అలాగే నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అను నన్ను గెలిపించాల్సిందిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం అలుపెరగని పోరాటం

వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని అలాగే ఎంపీగా విజయ్ సార్ రెడ్డిని ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్ రెడ్డి గెలిపించుకుంటామని వార్డు ప్రజలు తెలపడం జరిగిందన్నారు. రజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం ప్రజల సంతకే వస్తుందని ప్రజల చూపు వైసీపీ చూస్తుందన్నారు . కోవూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగించాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరడం జరిగిందన్నారు బుచ్చిరెడ్డిపాలెం మండలం లో రజిత్ కుమార్ రెడ్డి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చలంచర్ల శ్రీదేవి, శివ కుమార్ రెడ్డి, చీరల ప్రసాద్ యాదవ్, మల్లారెడ్డి, నాయకులు మోర్ల మురళి, ప్రవళిక, శ్రీకాంత్ రెడ్డి, పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విష్ణువర్ధన్ రెడ్డి వైసీపీలో చేరిక ఇకలాంచనమే.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఏప్రిల్ 3 ,4 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో చేరిక ఉంటుందని మంగళవారం వారి గృహంలో ప్రస్తుతం లోక్ సభ ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అల్లూరులో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డితో జరిగిన మంత్రాలు చర్చలు సఫలమైనట్లు సమాచారం. అయితే గత కొద్ది కాలంగా మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి చివరిగా అభ్యర్థిగా నిలబడతానని ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే క్రమంలో గతంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విజయసాయి రెడ్డి కలవడం చర్చలు జరపడం అందరికీ తెలిసిందే. అయితే ఏమి జరిగిందో అయితే తెలియదు కానీ విజయసాయిరెడ్డి కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డితో జరిగిన చర్చలు సఫలమైనట్లు ,రేపు జరగనున్న జగన్మోహన్ రెడ్డి సమక్షంలో చేరిక ఉంటుందని సమాచారం.

## ఎన్నికల కోడ్ ఉన్నందున ఇంటి వద్దకే పెన్షన్ అందజేయాలి టిడిపి నాయకులువినతి.



**కావలి మేజన్ న్యూస్:** కావలి రూరల్ మండలంలో ఎన్నికల నియామవళి అమలులో ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ను మండల పరిషత్ సిబ్బంది ద్వారా అర్హులైన పెన్షన్ దారులకు అందజేయాలని కావలి ఎంపీడీవో కార్యాలయంలోని మంగళవారం ఎంపీడీవో కి వినతి పత్రాన్ని అందించిన కండ్లగుంట మధుబాబు నాయుడు, గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు. అనంతరం వారు మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది అదనపు సిబ్బందిని ఉపయోగించి ప్రతి ఒక్కరికి వెంటనే పెన్షన్ను అందజేసి పేదలను ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి పెన్షన్లు అందజేయకుండా ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీపై నెట్టి టీడీపీ అడ్డుకుంటుందని చెప్పడం దుర్మార్గమైన చర్య, వైసిపి చౌకబారుగా ప్రకటనలు చేయడం మంచి పద్ధతి కాదని తెలిపారు. పేదవారికి పెన్షన్ ఇస్తే తెలుగుదేశం పార్టీ ఏమన్నా అడ్డుపడుతుందా అని ప్రశ్నించారు.... ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకోవాలని వైసిపి ఆడుతున్న ఒక నాటకమని నాలుగున్నర సంవత్సరం వైసీపీ ఆడిన నాటకాలకు ఇక తెరదించనుందని ఈ సందర్భంగా తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ అదనపు సిబ్బందిని నియమించి కావలి రూరల్ మండలం పేద ప్రజలకు పెన్షన్ అందించాలని కోరారు.

## కావలి అభివృద్ధి చేయడమే నా ఆకాంక్ష.

### ప్రచారంలో దూసుకుపోతున్న పసుపులేటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న పసుపులేటి సుధాకర్ స్థానిక కావలి ట్రంకు రోడ్లో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ మరియు రంక్ రోడ్డులో ప్రచారం నిర్వహిస్తూ, ప్రతి వ్యాపారస్తుని కలుస్తూ వ్యాపారస్తులతో మమేకమైతు ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించండి. కావలి నియోజక వర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తాను చేసి చూపిస్తానని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎంతో మందికి కావలి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వచ్చారని పోయారని, అభివృద్ధి అనేది శూన్యమని ఒక్కసారి ప్రజలు ఆశీర్వదిస్తే నేను కావలి నియోజకవర్గం అభివృద్ధి చేసి నిరూపించుకుంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జొన్నవాడ పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారిని ఈ. హుస్సేనమ్మ ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ల్యాబ్ పరిశీలించి రికార్డులను పరిశీలించారు అనంతరం సిబ్బందికి తగు సూచనలు అందజేశారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆషా డే సందర్భంగా ఆశా కార్యకర్తలకు మరియు ఆరోగ్య సిబ్బందికి ఎన్ వి బీడీ సీపీ గురించి, శుక్రవారం డ్రైడే మరియు సెక్టార్ కంట్రోల్ మరియు హైజిన్ ఆఫ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. దోమల నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యలు వివరించారు. రాబోవు వర్షాకాలంలో రాబోవ్ జ్వరాల గురించి ముందుగా చేపట్టే చర్యలు తెలియజేశారు. మలేరియా, డెంగ్యూ అంటే జ్వరాలు వస్తే చేపట్టే చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అహ్మద్ బాబు, ఎస్ యు ఓ కోవూరు నాగరాజు, పిహెచ్ఎన్, సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పిఎల్ లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు జనసేన దాతృత్వం.



**ముత్తుకూరు ఏప్రిల్ 2( మేజర్ న్యూస్)** క్రీడారంగంలో రాణిస్తున్న క్రీడాకారులకు జనసేన పార్టీ సహకారం అందిస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ బాబు భరోసా కల్పించారు. మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆయన పవన్ టీంకు క్రికెట్ క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం సమన్వయకర్త బొబ్బేపల్లి మాట్లాడారు. క్రికెట్ క్రీడాకారులు శాంతియుత వాతావరణం లో ఆట చేయాలని ఆయన కోరారు. క్రీడా రంగానికి జనసేన పార్టీ అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు జనసేన పార్టీ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ వాణి భవాని, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు

# నష్ట పరిహారం చెల్లించాకే.... సాగరమాల ప్రాజెక్టు పనులు చేయండి.

### మొండికేసిన నారికేళ్లపల్లి గ్రామ రైతులు.



**ముత్తుకూరు ఏప్రిల్ 2( మేజర్ న్యూస్)** భూములు కోల్పోయిన నారికేళ్ళ పల్లి గ్రామ రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే సాగర్ మాల ప్రాజెక్ట్ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక ప్రభుత్వ భూములు సాగు చేసుకున్న రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కార్యాలయంలో ఈ రైతులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రైతుల తో పాటు సాగరమల ప్రాజెక్టు అధికారులు రెవెన్యూ శాఖ అధికారులతో భేటీ కావడం జరిగింది. నష్ట పరిహారం చెల్లింపుల విషయంపై తాసిల్దారు బాలకృష్ణారెడ్డి చర్చించారు. పరిహారం చెల్లింపుల విషయం కొంత సమయం పడుతుందని రైతులు సహకారం అందించాలని కోరారు. సిజిఎఫ్ఎస్ భూములు పట్టాలు రద్దు అయిన విషయం రైతులకు తెలియజేశారు. హైవే రోడ్డు నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు పరిహారం వచ్చే విధంగా మానవత దృక్పథంతో కృషి చేస్తామని తాసిల్దారు రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. రైతులు సంతృప్తి చెందక పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు చేయాలని మొండికేసుకున్నారు. దీంతో గంటసేపు వరకు జరిగిన చర్చలు ఒక కొలిక్కి రాలేదు. పనులు చేసుకుంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని రైతులు అన్నారు. చట్టపరంగా పనులు చేస్తామని సాగరమల ప్రాజెక్టు అధికారులు మీడియాకు చెప్పారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ పిఆర్ఓ ప్రవీణ్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు

# సామాజిక ఆరోగ్య కేంద్రానికి స్ట్రెచ్చర్ వితరణ



**పొదలకూరు (సూర్య)మేజర్ న్యూస్..** పట్టణంలోని రామ్ నగర్ గేట్ సెంటర్ కు చెందిన మెడికల్ షాపు నిర్వహకులు భోగనాథం శరత్ కుమార్ వారి తండ్రి భోగనాదం హరినాథ్ జ్ఞాపకార్థం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం స్ట్రెచ్చర్ ను బహుమతిగా అందజేశారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి మండల వాసులే కాకుండా చుట్టుపక్కల మండలాలకు చెందిన వారు కూడా అధిక సంఖ్యలో రోగులు వస్తున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో వచ్చే రోగులు నడవలేని , కూర్చోలేని స్థితిలో ఉండే రోగులను ఈ స్ట్రెచర్ పై ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు వీలుగా ఉంటుందని పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ స్ట్రెచర్ ను అతను కానుకగా అందజేశారు.అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులను దీనిపై ఆసుపత్రిలోనికి వేగంగా, సులభంగా తరలించి వైద్యం అందించాడానికి వీలుగా ఉంటుందని దీని అవసరాన్ని గుర్తించి కానుక అందించిన శరత్ కుమార్ కు ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రసాద్, డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నాయకురాలుగా కాదు... సేవకురాలుగా వచ్చాను.



**విడవలూరు మేజర్ న్యూస్.** తాను ఈ ఎన్నికల ద్వారా నాయకురాలుగా కాదని సేవకురాలుగా ప్రజల వస్తున్నానని కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు మండలంలోని వరిని, దండిగుంట పంచాయతీలలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తన కుటుంబం మొదటి నుంచి సేవ కార్యక్రమాన్ని చేపడుతుందని గుర్తు చేశారు ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను గుర్తించి కోవూరు నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా తనను ఎంపిక చేశారని తెలిపారు రానున్న ఎన్నికల్లో ప్రజలకు సేవ చేయాలన్న మంచి ఉద్దేశంతోనే ఎన్నికల్లోకి వచ్చేనే తప్ప నాయకురాలు కాదని అన్నారు తాను రానున్న ఎన్నికల్లో విజయం సాధించినట్లయితే పల్లెలను పట్టణాలుగా అభివృద్ధి చేస్తానని గుర్తు చేశారు ప్రస్తుతం వరిని, దండిగుంట గ్రామాలలో గత టిడిపి హయాంలో నిర్మించిన ఇల్లు తప్ప ప్రస్తుత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని గుర్తు చేశారు అలాగే తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే గాదేలదిన్నె నుంచి రామతీర్థం వరకు రోడ్డును నిర్మించడంతోపాటు అలాగే దండిగుంట పంచాయతీలో ఉన్న పైడేరు కాలువపై వంతెన నిర్మించి తీరుతామని గ్రామాలలో ఉన్న అంతర్గత రోడ్లను నిర్మిస్తామని తెలిపారు ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నిమ్మగడ్డ చేత ఫిర్యాదు చేయించావు..... అవ్వ తాతలకు పింఛన్లు లేకుండా చేశావు.

### మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర మంత్రి

### కాకాణి ఫైర్.



**ముత్తుకూరు ఏప్రిల్ 2( మేజర్ న్యూస్)** కేంద్ర ఎన్నికల సంఘానికి నీ అనుచరుడైన నిమ్మగడ్డ ప్రసాద్ చేత ఫిర్యాదు చేయించి అవ్వ ,తాతలకు ఎన్నికలవేళ పింఛన్ సొమ్ములు పంపిణీ లేకుండా అడ్డుకున్నావని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం పోలం రాజు గుంట గ్రామపంచాయతీలో మంత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ దువ్వూరు హరికా రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన మంత్రికి సర్పంచ్ వర్గీయులు ఘన స్వాగతాన్ని చూపించారు. పూల వర్షంతో గ్రామానికి ఆహ్వానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర కాలనీల్లో మంత్రి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో మంత్రి తెలుగుదేశం పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విస్మరించిన అంశాన్ని మైక్ ద్వారా మంత్రి గ్రామస్తులకు తెలియజేశారు. మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా మోసం చేసిన నాయకుడు చంద్రబాబు అని మంత్రి విమర్శించారు. గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తే మీకు వచ్చిన నష్టం ఏమిటని రాష్ట్రమంత్రి కాకాణి ప్రధాన ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. ఎంతోమంది వృద్ధులు , వికలాంగులు, వితంతువులు, పింఛన్ల కోసం ఎదురుచూపులు చూస్తున్నారని ఈ గోష్ట టిడిపి కికొడుతుందని మంత్రి అన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హయాంలో రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టానికి వరి ధాన్యం అమ్ముకున్నారని మంత్రి విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని మంత్రి కోరారు. అల్లీపురంలో ఓటున్న వ్యక్తి సోమిరెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. తదుపరి సర్పంచ్ దువ్వూరు హరికా రెడ్డి నివాసానికి వెళ్లి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి ,రవికుమార్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లం రెడ్డి జనార్దన్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలిచైర్మన్ చెంగారెడ్డి , వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మౌలాలి దర్గా గంధ మహోత్సవం: గునుకుల కిషోర్



**నెల్లూరు మేజర్ న్యూస్** అమీర్ జాన్ పిలవగానే వచ్చిన నా బిడ్డ చల్లగా ఉండాలని ఆప్యాయంగా దీవించిన అమ్మ అమీర్ జాన్ దీవెనలు మాకు కొండంత అండ నాలుగు దశాబ్దాలుగా మౌలాలి బాబా ను సేవిస్తున్న వారి సేవలు అభినందనీయం కాశీపాళెం బుచ్చిరెడ్డిపాళెం కోవూరు నియోజకవర్గం పాల్గొన్న జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ దర్గా నిర్వహకుల ఆహ్వానం మేరకు గంధ మహోత్సవం లో పాల్గొని పీఠాధిపతులు ఆశీర్వాదం తీసుకున్నారు ఎన్నో దశాబ్దాలుగా ప్రజలందరూ బాగుండాలని జరిపే గంధ మహోత్సవం లో పాల్గొనటం సంతోషదాయకం ప్రతీ ఏటా జరిగే పీర్ల పండుగలో తన పేరుపై కూడా ఒక పీరు ఉండడానికి గుర్తు చేసుకుంటూ అమ్మి ఎలా ఉందని ప్రతీసారి ఆప్యాయంగా ఆమ్మ అమీర్ జాన్ పలకరింపు,చల్లని స్పర్శ మరువలేం కులమతాలకతీతంగా భక్తజనులు ఇక్కడికి వచ్చి నిప్పుల గుండం తొక్కడం చిన్ననాటి నుండి ఇక్కడ కు వచ్చి చూసేవాడివని అమీర్జాన్ గారు గుర్తు చేశారు ఈ వయసు లో కూడా ఎంతో భక్తి శ్రద్ధల తో దర్గా నిర్వహిస్తున్న ఆమెకి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మరియు పీఠాధిపతులు భక్త జనులతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,షారూ, ఖాసిఫ్,నవీన్,షేక్ ఇమ్రాన్,అమీర్ జాన్,షారుక్, మెహబూబ్,మునాఫ్, జమీర్,రఫీ,వహీద్ తదితరులు పాల్గొన్నారు..

## ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించిన వైఎస్ఆర్సిపి



**రాపూరు మేజర్ న్యూస్** రాపూరు మండలం కోటూరు పాడు గ్రామంలో, తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నేదురు మల్లె రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాపూరు మండల కమిటీ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, 99.5% నెరవేర్చిన ఘనత కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని ఫ్యాను గుర్తుకు ఓటేసి వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మరల ముఖ్యమంత్రి జగన్ ని చేసుకోవాలని అప్పుడే అందరికి సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాపూరు మండల జే, సి, ఏస్ ఇన్చార్జి దండోలు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ. పోలంరెడ్డి పెంచల్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ కలపాటి మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మొరం రెడ్డి రాంరెడ్డి, కాటంరెడ్డి, రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఆత్మకూరులో ఆశాడే కార్యక్రమం



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులోని పట్టణ ప్రాధమికారోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య,ఆరోగ్యశాఖాధికారి, డిటిసివో డాక్టర్ ఖాదర్వలీ పాల్గొని ప్రసంగించారు. ఆశా కార్యకర్తలకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భిణీలను 12వారాల్లోపే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. అన్ని పరిక్షలు సరైన సమయంలో నిర్వహించాలని, టిడి ఇంజక్షన్ వేయాలని, ప్రతినెలా 9వతేదీన పిఎంఎస్ఎంవై కార్యక్రమానికి తీసుకురావాలని, డాక్టర్ వద్ద పరిక్షలు చేయించాలని అడల్ట్బిసి సర్వే 100శాతం చేయాలని ఆయన సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అందరికీ పలు జాగ్రత్తలు సూచించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ అస్మా, ఎంపిహెచ్యివో ఎస్.సుధాకర్, ఎంపిహెచ్ఎస్(ఎఫ్) పార్వతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ఇంటింటికీ వెళ్ళి ఈ నెల 5లోగా పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలి

### పొదలకూరు ఎంపీడీఓ ఎస్.ఏ.వ

### ంహ్మద్ రఫీ కి వినతిపత్రం అందజేత



**పొదలకూరు (సూర్య)మేజర్ న్యూస్..** ఈ నెల ఐదవ తేదిలోపు ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని మండల టిడిపి నాయకులు తలచీరు మస్తాన్ బాబు ,పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు కోరారు. మంగళవారం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీడీఓ ఎస్. ఏ మహమ్మద్ రఫీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తలచీరు మస్తాన్ బాబు,బొద్దులూరు మల్లిఖార్జున్ నాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి అక్కెం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీకి ఈసీ ఎలాంటి ఆంక్షలూ విధించలేదని.. వృద్ధులు, దివ్యాంగులకు, వితంతువులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దే అందించాలని సూచించారు. . వేసవి ఎండల్లో వృద్ధులు ఇబ్బందిపడకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికుందని చెప్పారు. పింఛన్ల పంపిణీ కోసం సచివాలయాలు, పంచాయతీరాజ్శాఖ ఉద్యోగుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. పింఛన్లు తీసుకోవడానికి సచివాలయాల వద్దకే వెళ్లాలన్న సెర్ప్ ఉత్తర్వుల్ని తక్షణం రద్దు చేయాలన్నారు. పింఛన్ల పంపిణీని చంద్రబాబు అడ్డుకుంటున్నారని చెప్పడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.పింఛన్ల పంపిణీలో జాప్యం చేసి ఆ నెపాన్ని టీడీపీ ,చంద్రబాబు నాయుడు పై వేసేందుకు వైసీపీ పెద్దలు కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ నీచమైన ప్రభుత్వ కుట్రను ప్రజల్లోకి తీసుకెళతామని హెచ్చరించారు. ఎన్నికల్లో లబ్ధి కోసం టీడీపీ పై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని పింఛనుదార్లకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసే ముఖ్యమంత్రి జగన్ అడ్డదార్లు తొక్కుతున్నారన్నారు .టీడీపీ, చంద్రబాబు పట్ల ప్రజల్లో వ్యతిరేకత సృష్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్లు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయొద్దని.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఇందులో చంద్రబాబుకు ఏం సంబంధం? అవ్వా తాతలకు ఇచ్చే పింఛన్లను చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఎలా ఆపాదిస్తారని ప్రశ్నించారు. పింఛన్ల పంపిణీ ఆగిపోతే చంద్రబాబే బాధ్యుడని సీఎం జగన్ ఇప్పటికీ అంటున్నారు. ఏ ఒక్క అవ్వా తాతకు ఇబ్బంది జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పింఛన్లు రూ.4 వేలకు పెంచి నేరుగా అవ్వాతాతల ఇంటికే వెళ్లి ఇచ్చే బాధ్యత తీసుకుంటుంది. ఈ కార్యక్రమం లో పల్లారపు కృష్ణ యాదవ్, బోగోలు భాస్కర్ రెడ్డి, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, వెంపులూరు రామకృష్ణ గౌడ్, కండే సురేష్ యాదవ్,ఓబుల్ రెడ్డి, నాగభూషణం నాయుడు, తిరపతి నాయుడు, ప్రసాద్ యాదవ్, దేవినేని సుబ్బానాయుడు, దేగ హరి నారాయణ, చిన్న యాదవ్, రామలింగయ్య నాయుడు, ఆనంద ప్రసాద్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# అధికారదాహంతోనే మతతత్వబిజెపితో టిడిపి పొత్తు

### -ఆత్మకూరు వైసిపికి కంచుకోట

### -420కోట్లతో ఆత్మకూరు మ్యానిఫెస్టో విడుదల

### -విజయసాయిరెడ్డి



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** అధికారదాహంతోనే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మతతత్వ బిజెపితో పొత్తు పెట్టుకున్నారని, తామెన్నడూ బిజెపితో కానీ, ఇతర ఏ పార్టీతో కానీ పొత్తు పెట్టుకోలేదని, వైసిపికి ఆత్మకూరు నియోజకవర్గ కంచుకోట అని నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని శ్రీధర్గార్డెన్స్ కళ్యాణమండపంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయసాయిరెడ్డి ఆత్మీయసమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత వైసిపి నాయకులు, కార్యకర్తలు సంగం వద్ద నేతలకు ఘనస్వాగతం పలికి అక్కడ నుండి వందలాది మోటర్సైకిళ్ళతో ర్యాలీగా స్థానిక అభయాంజనేయస్వామి విగ్రహం వద్దకు వచ్చి అక్కడ పార్టీ పతాకాన్ని ఎగురవేసి కళ్యాణమండపానికి చేరుకోగా వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విజయసాయిరెడ్డిని, విక్రమ్రెడ్డిని, మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిని పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు, గజమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా విజయసాయిరెడ్డి ప్రసంగిస్తూ తనపై, తమ పార్టీపై చంద్రబాబునాయుడు అనేక విమర్శలు చేస్తున్నారని, తాను 40సంవత్సరాలుగా వైఎస్ఆర్ కుటుంబంతో ఉన్నానని, ఆకుటుంబంకోసం ఆరోపణలు ఎదుర్కొని జైలు కెళ్ళానని, చంద్రబాబు అవినీతి ఆరోపణలతో జైలు కెళ్ళారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి సంక్షేమపాలన అద్భుతమని, దేశంలో మరెక్కడా లేదని, సమాంతరంగా అభివృద్ధి జరిగిందని, నూతన వ్యవస్థలు ఎంతో సౌకర్యంగా ఉన్నాయని, మళ్ళీ జగన్మోహన్రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమని, ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్రెడ్డి అచిరకాలంలోనే అనుభవం సాధించి వినూత్నతరహాలో అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా తనకు, ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్రెడ్డికి ఓట్లేసి గెలిపించాలని, తగినంతగా ఇరువురం అభివృద్ధి, సంక్షేమం సాధిస్తామని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే విక్రమ్రెడ్డి మాట్లాడుతూ 40సంవత్సరాలుగా తమ కుటుంబం రాజకీయాల్లో ఉంటూ మెట్టప్రాంతప్రజలకు సేవలందిస్తున్నమని, తమ తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో తమ అన్న దివంగత గౌతంరెడ్డి ఆశయసాధనకు ఎనలేని కృషి చేస్తున్నామని, ఇదే ఆదరణ మళ్ళీ చూపితే రానున్న ఐదేళ్ళలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో టాప్10లో ఉంచుతానని పేర్కొన్నారు. అన్ని అవసరాలు, సమస్యలు ,అభివృద్ధి కోసం 420కోట్ల వ్యయప్రతిపాదనలతో ఆత్మకూరు మ్యానిఫెస్టో తయారు చేశామని, తప్పకుండా ఆ మ్యానిఫెస్టోలో అంశాలన్నింటిని పూర్తిచేస్తానని పేర్కొన్నారు. అందరూ ఇదే తరహా అభిమానం చూపి రానున్న ఎన్నికల్లో ఎంపిగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విక్రమ్రెడ్డి కోరారు. ఆత్మకూరు మ్యానిఫెస్టోను, ఎన్నికల ప్రచారషెడ్యూల్లను విజయసాయిరెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, మాజీ జెడ్పి చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్రెడ్డి, జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఏఎస్పేట మండలాధ్యక్షురాలు బోయళ్ళ పద్మజారెడ్డి, జెడ్పిటిసి మెంబర్ పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, చేజర్ల మండలాధ్యక్షుడు తూమాటి విజయభాస్కరరెడ్డి, జెడ్పిటిసి మెంబర్ పీర్లపార్థసారధి, అనంతసాగరం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, పార్టీ నాయకులు జితేంద్రనాగ్రెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, రాపూరు సుందరరామిరెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ వైస్చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్కుమార్రెడ్డి, సర్దార్, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్బాషా, వేమన బాలాజీ, రహీమ్, కలామ్, కరేటి హజరత్రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, సురేంద్రరెడ్డి, బొర్రా సుబ్బిరెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధంరెడ్డి జన్మదిన వేడుకలు



**మర్రిపాడు మేజర్ న్యూస్ :** మర్రిపాడు మండలం జెసిఎస్ కన్వీనర్ శబ్దం రెడ్డి మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మర్రిపాడు వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలు కలిసి ఆనందంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండలంలో వైసీపీ నాయకులతో కలిసి అత్యంత సన్నిహితంగా పోతున్న మోహన్ రెడ్డిని కలిసేందుకు ఎక్కువ భాగం తరలి రావడం గమనార్హం. దీంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే మాలక్ష్యం.

### ఎమ్మార్పీఎస్ నేతలు



**వింజమూరు మేజర్ న్యూస్** ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన ఎన్డీఏ కూటమికే ఎమ్మార్పీఎస్ మద్దతు...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరక ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులోని కాకర్ల కేంప్ ఆఫీస్ నందు ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఉదయగిరి బిట్ టూ ఇన్చార్జ్ గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ఆద్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి మరియు నియోజకవర్గంలోని మండల నాయకులతో కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ కలసి శాలువాతో ఆయనను సత్కరించారు అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ స్థాయిలో మీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని ఎన్డీఏ కూటమి కే మా మద్దతూ.....,ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ,పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న ఎన్డీఏ కూటమికే ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని అందుకు ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించుకునే భాద్యత ప్రతీ మాదిగ బిడ్డకు ఉందని...ఎస్సీ వర్గీకరణ విషయంలో నేనున్నాను అని ముందుకు వచ్చిన ఎన్డీఏ కూటమి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాదిగలకు సంక్షేమ ఆర్థిక రాజకీయ రంగాలలో అండగా ఉంటానని ఇచ్చిన హామీ ఒక బలమైన సంకేతాన్ని ఇచ్చిందని అందుకు ఎన్డీఏ బలపరచిన అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే మాదిగల గెలుపుగా మనం అడుగుల వేయాలి ఏద్వైతే గత ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలకు చేసిన మోసం అంతా ఇంతా కాదని గత నెల 30 తేదీన గుంటూరులో జరగవలసిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇలాంటి వ్యక్తినా మనం గెలిపించాల్సింది ఇప్పటికైన మాదిగలు గమనించి మన వర్గీకరణ కొరకు అడుగులు వేసే..కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గంలోని ప్రతి మాదిగ బిడ్డ ఎస్సీ వర్గీకరణతో మన భవిష్యత్ మారబోతుంది గనుక పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించి మన ఎస్సీ వర్గీకరణ సహకారానికి అడుగుల వేయించాలని వారు కోరారు అదేవిధంగా ఏప్రిల్ 7 వ తేదీన గుంటూరులో జరిగే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండలాల నుండి మరియు ఉదయగిరి నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో తరివచ్చేల చూడాలని ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు గొల్లపల్లి మోహన్ రావు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోసాల సుధాకర్ మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు వడ్లపల్లి క్రిష్ణయ్య మాదిగ,ఎం మాల కొండయ్య,కొండాపురం,కలిగిరి,వింజమూరు, దుత్తలూరు,జలదంకి, సీతారామపురం,మండాల ఇన్చార్జ్లు అధ్యక్షులు నందిపోగు వెంగళరావు మాదిగ,మల్లెల తిరుమలేశు,కె కిరణ్ మాదిగ,బొర్రా వెంగళరావు మాదిగ,గోచిపాతల ఆనంద్ మాదిగ,బర్రె అర్జున్,గొల్లపల్లి చిన పెంచలయ్య మాదిగ, గంగపట్ల నాగరాజు,కె రత్తయ్య,జి జానకుమార్ ,తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి పల్లి సచివాలయం

### నందు ఆరోగ్య సురక్ష

**రాపూరు మేజర్ న్యూస్** రాపూరు మండలం సంక్రాంతి పల్లి సచివాలయం నందు, ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పిల్లల డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సూర్య ధర్మేంద్ర, డాక్టర్ సాహినషేక్, కంటి వెలుగు కార్యక్రమం కింద గురవయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు వచ్చిన ప్రతి ఒక్క పేషెంట్ కి షుగర్, బిపి, హెచ్ సి, టెస్టింగ్ చేసి అందరితో మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులకు కూడా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది, రిఫరల్ కింద సిహెచ్సి రాపూరు ఏరియా హాస్పిటల్, గూడూరు జనరల్ హాస్పిటల్, నెల్లూరు జి జి హెచ్ సి, పేషంట్లను రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేపిన వైద్య ఆరోగ్య సిబ్బంది. సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎమ్మెల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మనకు భవిష్యత్తు

### నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

### ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్









**వింజమూరు మేజర్ న్యూస్**తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మనకు భవిష్యత్తు అని లేకపోతే అనేక కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ లు పేర్కొన్నారు.వింజమూరు మండల కేంద్రంలోని ఎస్వీఎస్ కళ్యాణ మండపం నందు వింజమూరు కలిగిరి కొండాపురం మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు బిజెపి నాయకులతో సమీక్ష సమావేశం పరిచయకార్యక్రమాన్ని వింజమూరు కలిగిరి కొండాపురం కన్వీనర్లు గొంగటి రఘునాథరెడ్డి బెజ్జం వెంకటకృష్ణారెడ్డి మారెళ్ళ ఓంకారం అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కలయికతో కూడిన పార్టీలలో విభేదాలు సహజమని వాటిని పక్కన పెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. పార్టీలు వేరు వ్యక్తిగతం వేరు అని వ్యక్తిగతాన్ని పార్టీకి రుద్దవద్దని తెలిపారు. చిన్న చిన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు ప్రతి మండలంలో ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకొని వారి ద్వారా విభేదాల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే మేం కూడా రంగంలోకి దిగుతామన్నారు. తిరిగి వైసిపి అధికారంలోనికి వస్తే ప్రతి ఒక్కరం బాధ పడవలసి వస్తుందని తెలిపారు. కనుక కలిసికట్టుగా పనిచేసి తెలుగు దేశాన్ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నైన నన్ను ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసి వారి చేత కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేయించి గెలిపించాలని ప్రార్థించారు.

**పాత తరం కొత్తనీరు కలయికతో కలిసికట్టుగా పనిచేసి టిడిపిని గెలిపించండి.**

**ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్** .........

పాత తరం కొత్తనీరు కలయికతో కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీని ఉదయగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1982 నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేసిన పతి సైనికుడిని నేను గుర్తించి వారికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ కష్టం వల్లనే మేము ఇక్కడ ఉన్నామని మీరు లేకపోతే మేము లేమన్నారు. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే దానికి కావాల్సిన వనరులు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని అవసరమైన వారు వచ్చి తీసుకువెళ్లారన్నారు. బూత్ కన్వీనర్ లో కష్టపడి పని చేయాలన్నారు. నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. తెలుగుదేశం కార్యకర్తకి ఎలాంటి కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను అన్నారు. కచ్చితంగా అత్యధిక మెజార్టీతో గెలవాలని గెలిస్తేనే మెట్ట ప్రాంతం మైన ఉదయగిరి రాష్ట్రం బాగుపడుతుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**దుర్మార్గపు పాలనను అంతమొందించండి**

**ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి**

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత దుర్మార్గుడని ఈ పాలనను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అంతమొందించాలని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎస్వీఎస్ కళ్యాణమండపం లో జరిగిన టిడిపి నాయకుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలు అయిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటే ఓట్లు వేసిన వారికి సున్నం పూచారని తెలిపారు. మద్యం మైనింగ్ ఇసుక దోపిడీలతో దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు అన్నారు. పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని శ్రీ కాకర్ల సురేష్ గారి నీ గెలిపించాలని ప్రార్థించారు.

**చైతన్యం కలిగిన ఉదయగిరిలో టిడిపి గెలవబోతోంది..!**

**మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి**

అత్యంత చైతన్య కలిగిన ఉదయగిరి నియోజకవర్గంలో 2024 మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యంత మెజారిటీతో గెలవబోతుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ చెందిన వారిని ఎమ్మెల్యే చేశారన్నారు. అదేవిధంగా బెజవాడ గోపాల్ రెడ్డి ని ఓడించారన్నారు. బీసీ వర్గానికి చెందిన పొన్నుబోయిన చెంచు రామయ్య ని గెలిపించారన్నారు. ఆ తర్వాత బిజెపి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారిని ఆ తర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి అయిన నన్ను గెలిపించారన్నారు. కూటికి పేదవారైనా గుణానికి కాదని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజల తీర్పు ఉంటుందన్నారు. నాలుగు పర్యాయాలు పోటీ చేసి రెండుసార్లు గెలిచిన అనుభవం, ప్రజల నాడితో చెబుతున్నాను వచ్చేది టిడిపి ప్రభుత్వం గెలిచేది కాకర్ల సురేష్ అన్నారు. అందుచేత అత్యుత్సాహానికి పోకుండా కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని విజయ పదంలో నడిపించాలని కోరారు.

**రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి గెలవాలి.**

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్**

రాష్ట్ర భవిష్యత్ బాగుండాలన్న పరిశ్రమలు రావాలన్న యువతకు ఉద్యోగాలు కావాలన్నా రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రావాలని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వల్లే ఇవన్నీ సాధ్యమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ పేర్కొన్నారు.వింజమూరులో జరిగిన పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కసారి అని అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా తయారయ్యాయి అన్నారు. పది రూపాయలు ఇచ్చి ₹100 తీసుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించాలన్నారు. కనుక తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని కాకర్ల సురేష్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జనసేన జోన్ ఇంచార్జ్ కే వెంకటేశ్వర్లు మూడు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి కన్వీనర్ల నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలో బూత్ కన్వీనర్ లో అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బైక్ ర్యాలీకి తరలిన ఏఎస్ పేట మైనారిటీ నాయకులు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఆత్మకూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి నెల్లూరు వైఎస్ఆర్సిపి పార్లమెంటు అభ్యర్థి రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డి ల ఆధ్వర్యంలో చేపట్టిన భారీ బైక్ ర్యాలీ కార్యక్రమానికి ఏఎస్పేట లోని మైనారిటీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు సంఘం నుంచి ఆత్మకూరు లోని శ్రీధర్ గార్డెన్స్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి ఏఎస్ పేట కు చెందిన మైనారిటీ నాయకులు ఎస్ జి ఎన్ జునైద్ పాషా ఆధ్వర్యంలో సుమారు 200 బైక్ లతో కార్లలో నాయకులు కార్యకర్తలు సంఘం వద్దకు తరలి వెళ్లారు అక్కడ నుండి బైక్ ర్యాలీలో పాల్గొని శ్రీధర్ గార్డెన్ లో జరిగే ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని



భాషా షేక్ షేరాజ్ ఇలియాస్ మా భాష ఖలీల్ సాబ్జాన్ ఖాదర్ బాషా కరిముల్లా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్ షో విజయవంతం చేయండి



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- మండలంలోని జొన్నవాడ పెనుబల్లి గ్రామాలలో జరిగే రోడ్ షో ను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం లోటస్పాండ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ రోడ్ షో లో వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి జొన్నవాడ గ్రామంలో ఉదయం ఏడు గంటలకు ఎన్నికల ప్రచారం మొదలవుతుందని ఎన్నికల ప్రచారానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, సురా శ్రీనివాసుల రెడ్డి, పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంబి శేషయ్య, బత్తల హరికృష్ణ తెలిపారు.

**గండికోటగారూ.**

### ఉగాది ఉత్సవానికి రండి



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం వెంకటాచలంలో శుక్రవారం నిర్వహించే ఉగాది ఉత్సవానికి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త, త్రి శతక పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్ ను ఆహ్వానించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, కవి సమ్మేళనం, తెలుగు భాష విశిష్టత మొదలైన అంశాలపై చర్చాగోష్టులు ఉంటాయని తెలిపారు. ఉగాది ఉత్సవంలో పాల్గొంటున్న గండికోటను ఎంఈఓలు దిలీప్ కుమార్, రత్నం, ఉపాధ్యాయులు స్నేహితులు, అభినందించారు.

### రాబోయే రోజుల్లో జగనే ముఖ్యమంత్రి



మర్రిపాడు మేజర్ న్యూస్: ఎవరు ఏమనుకున్నా పరవాలేదు.. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసేది జగన్మోహన్ రెడ్డి అని మర్రిపాడు మండలం కు సంబంధించిన సింగనపల్లి నాగినేని గుంట గ్రామాలకు సంబంధించిన వైసిపి నాయకులు కార్యకర్తలు ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలుపొందించాలని వారు ఎద్దేవా చేశారు. ఎటువంటి పరిస్థితుల్లో ఎటువంటి రాజకీయ విపత్తుల్లో ఎన్ని కూటములు కట్టినా గాని జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఆదరణ ఉందని గుర్తు చేశారు. అందువలన రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి గెలుపు పొందుతారని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు జగన్ వెంట ఉన్నారని ఆయన వెంబడి నడుస్తారని గుర్తు చేశారు. సెంగనపల్లి మాజీ సర్పంచ్ కాశిరెడ్డి వైసిపి నాయకులు వెంకటరెడ్డి గోపాల్ రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## . పెన్షన్‌పంపిణీని తెలుగుదేశంపై తప్పుపడుతూ వైసిపి పైశాచికానందం

**-టిడిపి నేతలు**



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: పెన్షన్‌పంపిణీ విషయంలో వైసిపి తమ పార్టీని తప్పుపడుతూ పైశాచికానందం పొందుతున్నారని ఆత్మకూరు తెలుగుదేశం నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ పెన్షన్లు, పంపిణీ వ్యవస్థ ఎప్పటినుండో ఉందని, ఏదో కొత్తగా వైసిపి సాధించినట్లుగా చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో ఎన్నికలు జరుగుతుండగా పలు నిషేధాజ్ఞలు విధించడం ఎలక్షన్‌కమీషన్ విధి అని, ఆప్రక్రియలో భాగంగా వాలంటీర్ వ్యవస్థపై ఆంక్షలు విధిస్తూ పెన్షన్‌పంపిణీ విధానానికి ఎలక్షన్‌కమీషన్ అడ్డు చెప్పగా అందుకు తెలుగుదేశం వారే బాధ్యులంటూ దుష్ప్రచారం చేస్తూ పైశాచికానందం పొందుతున్నారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. పెన్షన్‌పంపిణీకి ప్రత్యామ్నాయం ఉన్నా అలా చేయకుండా ఇబ్బందికరంగా వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, నెపం తమపై వేసే యత్నం చేస్తున్నారని, ప్రజలకు అంతా అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పిచ్చి ఆలోచనలతో లబ్ధిపొందాలని, పబ్బంగడుపుకోవాలని భావిస్తే అది వారి భ్రమే అనేఇ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి దురాలోచనలు మానుకోవాలని ఆయన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. పెన్షన్‌పంపిణీ వాలెంటీర్ల ద్వారా ఎందుకు వద్దన్నారో, ఎవరు వద్దన్నారో అందరికీ తెలుసని, ప్రజలు అమాయకులు కాదని, ఎన్నికల నియమావళి, ఎలక్షన్‌కమిషన్ ఆంక్షలు తెలుసుకుంటున్నారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈసమావేశంలో జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, టిడిపి నాయకులు తోడేటి వెంకటయ్య, ఖాదర్‌బాషా, నలిశెట్టి రవికుమార్‌తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత "ఆనం"

### -సేవాప్రదాత "వేమిరెడ్డి"



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామాత్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి గెలిపించాలని, ఆయనకు వేసే ఓటు అభివృద్ధికి చోటు అని, ఆయన ఆత్మకూరు అభివృద్ధిప్రదాత అని, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సేవాప్రదాత అని, ఆయనకుడా ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆత్మకూరు మున్సిపల్ టిడిపి కౌన్సిలర్ షేక్ గౌస్‌బాషా పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక 3వవార్డుపరిధిలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆది,సోమవారాల్లో ముమ్మరంగా ఇంటింటా పర్యటించారు. తెలుగుదేశం కరపత్రాలను అందరికీ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో అభివృద్ధి పడకేసిందని, గతంలో ఐదేళ్ళు శాసనసభ్యులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన రామనారాయణరెడ్డి ప్రగతిని పరుగులు తీయించి రికార్డు సృష్టించారని, నియోజకవర్గ చరిత్రలో ఎవరూ సాధించలేని అభివృద్ధి ఆనం సాధించారని, ఆయన ఆత్మకూరు అభివృద్ధి ప్రదాతగా నిలిచారని గౌస్‌బాషా పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పాలనాదక్షుడని, అపార అనుభవశాలిఅని, అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాధించిన, సాధించగలిగే నేత అని ఆయన పేర్కొన్నారు. అందరూ ఆత్మకూరు అభివృద్ధిని ఆకాంక్షించాలని, ఆనంకు ఓట్లేసి అఖండవిజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటీ గతంలో ఆనం హయాంలో అనూహ్యంగా అభివృద్ధిచెందిందని, మళ్ళీ అలాంటి అభివృద్ధి జరగాలంటే అందరూ ఆయనను ఆశీర్వదించాలని, ఆదరించాలని, ఓట్లేయాలని గౌస్‌బాషా కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఖాజామస్తాన్, పలువురు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పరిణామాలపై అవగాహన కల్పించండి

### అడిషనల్ డిఎంహెచ్వో



అనంతసాగరం (మేజర్ న్యూస్) తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నెల్లూరు జిల్లా పర్సనల్ డిఎంహెచ్వో ఖాదర్ వలీ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆ శా దే కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ఏఎన్ఎం లకు, వైద్య ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. హెల్త్ సబ్ సెంటర్లలో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వడగాలులు, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో అత్యవసరమైతే తప్ప ఎండలో తిరుగరాదు అన్నారు. వ్యవసాయ కూలీలు, గృహ నిర్మాణ కార్మికులు, ఉపాధి కూలీలు మజ్జిగను, సమృద్ధిగా మంచినీటిని తీసుకోవాలన్నారు.శరీరం నుంచి అధికంగా చెమట బయటకు వెళితే వడదెబ్బ తగిలి నీరసం తో ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. వడదెబ్బ ప్రభావానికి గురైనప్పుడు తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణానికే ముప్పు వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు పి శ్రీకాంత్ రెడ్డి, యు శ్రావణి, సిహెచ్ఓ, పి హెచ్ ఎన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పింఛను సచివాలయం సిబ్బంది ద్వారా చేర్చాలి. దామా

**లిలిఎంపీడీవో పి సుజాత కి తెలుగుదేశం నాయకులు వినతి పత్రం అందజేత**



కొండాపురం మేజర్ న్యూస్రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీ వ్యవహారంలో కుట్ర చేస్తుందని దీనిని తెలుగుదేశం పార్టీ నాయకులము తీవ్రంగా ప్రతిఘటిస్తున్నామని ఒకటో తేదీ అందవలసిన పింఛన్ ఇంతవరకు ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని సచివాలయం సిబ్బంది ద్వారా ప్రతి పింఛన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందించాలని కొండాపురం తెలుగుదేశం నాయకులు ఎంపీడీవో పి సుజాత కు మంగళవారం వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి దామా మహేష్ టిడిపిమండల కన్వీనర్ ఓంకారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుమారు 13 వేల కోట్ల రూపాయలను తమ బినామీలకు కట్టబెట్టి ఖజానా ఖాళీ చేశారు అన్నారు. పింఛన్ల పంపిణీకి నగదు లేక టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై విష ప్రచారం చేస్తున్నారన్నారు. రెండు రోజులు గడిచిన ఇప్పటివరకు పింఛన్ అందికపోవడం దారుణం అన్నారు. ప్రతి సచివాలయంలో ఉన్న ఎనిమిది మంది సిబ్బంది చేత ఆ సచివాలయం పరిధిలో ఇంటి వద్దకు నేరుగా పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

## పింఛన్ ధారుల ఇళ్ల వద్దకే అధికారులు వెళ్లాలి.

## అధికారులకు ప్రతిపక్షం వినతిపత్రం.



**ముత్తుకూరు ఏప్రిల్ 2 (మేజర్ న్యూస్)** గ్రామ సచివాలయాల ఉద్యోగస్తులు, పంచాయతీ కార్యదర్శులు పింఛన్లు పంపిణీ చేసే ప్రక్రియలో నేరుగా పింఛన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ సొమ్ములు పంపిణీ చేయాలని ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్ కు పార్టీ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ గ్రామ వాలంటీర్ వ్యవస్థను పక్కకు పెట్టిన నేపథ్యంలో అధికారులే నగదు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు,వికలాంగులకు ఇతర పింఛన్ లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్ అందివ్వాలి

## ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఎంపిడిఓ రాజేశ్ బాబు గారికి వినతి పత్రం అందజేత



**వింజమూరు మేజర్ న్యూస్**లబ్ధిదారులకు ఇంటి వద్దకే పింఛన్ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వింజమూరు ఎంపీడీవో రాజేశ్ బాబుగారికి వింజమూరు మండల నాయకుల తో కలిసి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మంగళవారం వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు ఇతర పింఛను లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీ పై వైసీపీ ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసమే దురుద్దేశ పూర్వకంగా వ్యవహరిస్తోందని రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది వాలంటీర్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఎద్దేచ్ఛగా ఉల్లంఘించి వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఓట్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారు అన్నారు.ఈ నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేసిందన్నారు.మరోవైపు వృద్ధులకు ఇవ్వాల్సిన పింఛన్ల సొమ్మును వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బినామీలకు దోచిపెట్టి ఖజానా ఖాళీ చేసిందని దీన్ని కప్పి పుచ్చుకునేందుకు తెలుగుదేశం పార్టీపై బురద చల్లుతోందని సుమారు 1.65 లక్షల మంది సచివాలయం సిబ్బంది 60 లక్షల మంది పింఛన్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించటం పెద్ద కష్టం కాదని కానీ కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వం సచివాలయాల్లోని పెన్షన్లు పంపిణీకి ఆదేశాలు ఇచ్చిందని వైసీపీ ప్రభుత్వం స్వార్థ రాజకీయం వల్ల మండుటెండల్లో వయోవృద్ధులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. కనుక సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శి సేవలు వినియోగించుకుని లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే యుద్ధ ప్రాతిపదికను పింఛన్లను అందించాలని కోరుతున్నామని వారు కాకర్ల సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ జనసేన జోన్ కన్వీనర్ పొట్టి వెంకటేశ్వర్లు చేజర్ల సుబ్బారెడ్డి కోడూరు నాగిరెడ్డి గూడ నరసారెడ్డి తదితరులు ఉన్నారు.

# పొలాల్లోకి దూసుకెళ్లిన టిప్పర్

## ఇద్దరు డ్రైవర్లకు గాయాలు

## కేసు నమోదు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగర్ మండలం ఉప్పలపాడు హైవే పై మంగళవారం తెల్లవారుజామున టిప్పర్ అదుపుతప్పి పొలాల్లోకి పల్టీలు కొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి వెళ్లిన ఎస్సై వి సుబ్బారావు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ఆత్మకూర్కి చికిత్స నిమిత్తం తరలించారు. వివరాల్లోకి వెళితే గూడూరు నుంచి సిలికా లోటుతో బయలుదేరిన టిప్పర్ కర్ణాటకలోని బెల్గాం కు వెళ్లే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. దీనితో మస్తాన్ అనే ఒకరికి నడుము కాళ్ళపై గాయాలు కాగా, శ్రీను అనే మరో అదనపు డ్రైవర్ కి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి ప్రథమ చికిత్స అనంతరం పోలీసులు ప్రమాదంపై కేసు నమోదు చేశారు. తీవ్రమైన గాయాలు మినహా ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణహాని జరగలేదు.

# ప్రజా ఆశీర్వాద సభ కి పోటేత్తిన జనసందోహం





## టీడీపీ అభ్యర్థులు వేమిరెడ్డి కాకర్ల కోసం భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు

## మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు

## పసుపుమయం అయిన బ్రాహ్మణక్రాక పంచాయతీ

## యువతకు ఉపాధి రావాలంటే బాబు రావాలన్న కాకర్ల

## రాబోయేది టీడీపీ ప్రభుత్వం అని తేల్చి చెప్పిన విపిఆర్

**జలదంకి, మేజర్ న్యూస్ :-**నెల్లూరు టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్, కావలి టీడీపీ అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి లు మంగళవారం జలదంకి మండలానికి విచ్చేయడంతో వారికి కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మద్దతు తెలపడానికి, ఆశీర్వదించడానికి ప్రజలు భారీగా తరలి వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వంటేరు ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్ర రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల పరిచయ కార్యక్రమానికి జలదంకి మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, చేవూరు జనార్ధన్ రెడ్డి లు అశ్వాలపై స్వారీ చేస్తూ ప్రజలకు అబివాదం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. జెండాలు చేపట్టి, పూల వర్షం కురిపిస్తూ తెలుగు తమ్ముళ్లు బ్రాహ్మణక్రాక గ్రామాన్ని పసుపుమయం చేశారు. ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి భారీగా బాణా సంచా పేలుస్తూ, అభిమానులు తమ ఆనందాన్ని చాటుకున్నారు. డీజే డప్పులతో ఉర్రూతలూగించారు. అనంతరం ప్రచార రథం ఎక్కిన నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ చేపట్టారు. భారీగా తరలివచ్చిన జనంతో జాతరను మించిన పసుపు జాతర బ్రాహ్మణక్రాక లో జరిగింది. శాలువ, బొకే లతో అభ్యర్థులు ఇరువురిని సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు సురేందర్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికారు. జలదంకి మండలం లోని పలువురు నేతలు వైసీపీ నుండి టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా వంటేరు

మాట్లాడుతూ ఎన్నికల అనంతరం జరిగే విజయోత్సవ ర్యాలీ లా పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారని అభినందించారు. బ్రాహ్మణక్రాక పంచాయతీలో టీడీపీ జెండాను రెపరెపలాడిస్తున్న కుటుంబం వంటేరు కుటుంబం అని కొనియాడారు. వైసీపీ పాలనలో మండలంలో ఒక్క ఇండస్ట్రీ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. సిమెంట్ రోడ్లు, చెరువులు, కాలువలు చేసింది, అన్ని విధాల అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ బూత్ లెవెల్ లో కష్టపడి పనిచేసి టీడీపీ కి మెజారిటీ తీసుకురావాలని, ఆగిపోయిన అన్ని పనులను పూర్తి చేసి చూపుతామని ఆయన తెలిపారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ పారిశ్రామికంగా మన ప్రాంతం అభివృద్ధి చెందితేనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అభివృద్ధి చేసే చంద్రబాబు ని మనం గెలిపించుకోవాలన్నారు. ప్రస్తుతం అందుతున్న పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా బాబు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ఇందులో ఎలాంటి సందేహాలు వద్దని అన్నారు. కావలి కాలువని మరింత వెడల్పు చేసి జలదంకి మండలంకి సోమశిల జలాలు అందచేయడమే తన లక్ష్యం అని తెలిపారు. జలదంకి మండలాన్ని అభివృద్ధి చేసేవిధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎంపీ గా నన్ను, ఎమ్మెల్యే గా కాకర్ల సురేష్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని, అభివృద్ధి చేసే చంద్రబాబు వస్తేనే రాష్ట్రం గాడిలో పడుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జలదంకి మండల అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి మందపల్లి మాలాద్రి యాదవ్, సర్పంచ్ ఇండ్ల సుధాకర్, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, చిట్టాబత్తిన మస్తాన్ రెడ్డి, కూరపాటి మాలకొండారెడ్డి, వేలమూరి వెంకటేశ్వర్ రెడ్డి, కాకర్ల కృష్ణా రెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, పచ్చ పెంచలనాయుడు మాదిరెడ్డి సుబ్బారెడ్డి, ఏగురి రఘు, మావేళ్ళ మదన్మోహన్, పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ పై బదిలీ వేటు



**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్ )**జిల్లా ఎస్పీ డా. తిరుమలేశ్వర్ రెడ్డిపై ఎన్నికల బదిలీ వేటు పడింది. ఆయనను బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి వ్యవహార శైలిపై ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు కొన్ని సందర్భాల్లో ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ క్రమంలోనే ఆయన్ను జిల్లా ఎస్పీ బాధ్యతల నుంచి తప్పించారు. విధుల నుంచి వెంటనే రిలీవ్ కావాలని, ఆయనకు ఎటువంటి ఎన్నికల విధులు అప్పగించరాదని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. గత ఏడాది ఏప్రిల్ 12 వ తేది నుండి ఆయన జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి తన విధుల నుండి రిలీవయ్యారు.

# ప్రచార హోరులో...నారాయణ జోరు

**- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, కుమార్తె సింధూర పొంగూరులకు అపూర్వ స్వాగతం**

**- అడుగడుగునా పూల వర్షం కురిపించిన ప్రజలు భారీ గజమాలతో స్వాగతం**

**-గుమ్మడికాయలతో దిష్టి తీసిన మహిళలు**

**- అభివృద్ధి అంటే నారాయణ...నారాయణ అంటే అభివృద్ధి అంటూ హోరెత్తిన నినాదాలు**

**- ఒక్క టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**

**- మాజీమంత్రి, టీడీపీ నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- 9వ డివిజన్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం 9వ డివిజన్ లోని నవాబుపేట సెంటర్‌లో....జరిగిన ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, కుమార్తె సింధూర పొంగూరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ ప్రచార హోరులో మరింత జోరు పెంచి ముందుకు దూసుకెళుతున్నారు. ముందుగా నారాయణకి, సింధూరలకి గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ... భారీ గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు. అభివృద్ధి అంటే నారాయణ...నారాయణ అంటే అభివృద్ధి అంటూ నినాదాలు హోరెత్తించారు. నారాయణ విక్టరీ సింబల్‌ను చూపుతూ ఎన్నికల వాహనంపై ఆయన ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు నగరంలో దుమ్ము లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో రూ. 710 కోట్లతో ఎండ్ టూ ఎండ్ రోడ్లను ఎంతో అద్భుతంగా వేయించానని చెప్పారు. అదే విధంగా దోమలు లేని నెల్లూరు నగరాన్ని తీర్చిదిద్దేందుకు రూ. 550 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ తీసుకువచ్చానన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా నెల్లూరులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేను అధికారంలోకి రాగానే నిరుపేదలందరికి ఖచ్చితంగా సొంత ఇల్లు ఇస్తానని చెప్పారు. నెల్లూరు అభివృద్దే.. ప్రధాన అజెండాగా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు చంద్రబాబు నాయకత్వంలో అహర్నిశలు పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులు సంచరిస్తే తరలించేస్తాం

**యజమానులకు ఇదే చివరి హెచ్చరిక**

**ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ**



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో రోడ్లమీద విశృంఖలంగా సంచరిస్తూ, వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులను గోశాలకు తరలించేస్తామని కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక ఏ.సి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్టు, చాకలి వీధి, మెక్లిన్స్ రోడ్ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు మంగళవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి వాటిని గోశాలకు తరలించేస్తామని స్పష్టం చేసారు. ట్రాఫిక్ సమస్యల ఉత్పన్నంతో పాటు, వాహన చోదకులుప్రమాదాలకు గురవడానికి రోడ్లపై సంచరించే పశువులే ప్రధాన కారణంగా నిలుస్తున్నాయని, అలాంటి చర్యలను అడ్డుకోవడానికితప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తూ రోడ్లపై సంచరించే పశువులను గోశాలకు తరలిస్తామని డాక్టర్ హెచ్చరించారు. పశువులను కట్టడి చేసుకోవాలని యజమానులకు గతంలోనే హెచ్చరిక నోటీసులు జారీ చేసి ఉన్నామని, మీడియా మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నామని, ఇప్పటినుంచైనా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పశువుల యజమానులకు డాక్టర్ తెలిపారు.

అనంతరం డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా జరుగుతున్న డ్రైను కాలువల్లో పూడికతీత పనులను డాక్టర్ పర్యవేక్షించారు.

# ఏడాదిలో 150 కోట్ల రూపాయల అభివృద్ధి పూర్తి చేశా



**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు ఆత్మీయ స్వాగతం**

**- 27 వ డివిజన్ రిత్విక్ లేఅవుట్ లో ఆత్మీయ సమావేశం**

**- 50 మంది యువకులు వైస్సార్సీపీలో చేరిక**

**నెల్లూరు (మేజర్ న్యూస్)** తాను రూరల్ ఇన్చార్జిగా కేవలం 9 నెలల సమయంలోనే రూ.150 కోట్లతో అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను ఎక్కడ పని చేసినా కూడా ఆ ప్రాంతం అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షిస్తానని, ఎటువంటి వివాదాలు, గొడవలు, ఇబ్బంది పెట్టడం అనే వాటిని ప్రోత్సహించలేదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల తెలిపారు. రాజకీయ లప్పుడు మాత్రమే రాజకీయాలు చేస్తాను మిగిలిన సమయంలో అందరూ నా వాళ్ళే అన్న మంచి అభిప్రాయంతో ప్రతి ఒకరితో సన్నితం సంబంధాలు కొనసాగించడం నా నైజం అని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి తనను నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆప్యాయ సమావేశానికి హాజరైన రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ ను ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల కోరారు. ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధార ప్రభాకర్ రెడ్డి సమక్షంలో 27 చెందిన 50 మంది యువకులు వైఎస్ఆర్ సీపీలో చేరారు. నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి 27వ డివిజన్ ఇన్చార్జి సన్నపరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువకులకు వైఎస్ఆర్సిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు.ప్రతి అంశాన్ని మంచి మనసుతో స్వీకరించి పరిష్కరించే మంచి మనసున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికే మా ఓటు వేస్తామని సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పలువురు పెద్దలు బహిరంగంగా తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా అడుగులు ముందు వేసే నిస్వార్థపరులు ఆధార ప్రభాకర్ రెడ్డికి ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు వేసి మంచి విజయాన్ని అందించాలని ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పలువురు పెద్దలు సూచించారు. ఏ సమస్యపై ఆయన యొద్దకు వెళితే చిరునవ్వుతో ఆత్మీయంగా పలకరించి ఆ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునే అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎంతైనా ఉందని పలువురు పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశానికి హాజరైన రిటైర్డ్ ఉద్యోగులు సీనియర్ సిటిజన్స్ ను కోరారు. 27వ డివిజన్ రిత్విక్ లే ఔట్ లో ఆ డివిజన్ ఇంచార్జ్ సన్నపురెడ్డి వెంకటసుబ్బా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో నెల్లూరు వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిల్ల గౌరీ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామ శివారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసు నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, నియోజవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, సీనియర్ మైనారిటీ నాయకులు షేక్ ఖాజావలి, రాష్ట్ర సేవాదళ్ నాయకులు ఆకేపాటి వినోద్ కుమార్ రెడ్డి, షేక్ బాబు, కొండేటి నరసింహ రావు, డివిజన్ లోని విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయి పాలెంలో మంత్రి కాకాణికి బ్రహ్మారథం.



**ముత్తుకూరు ఏప్రిల్ 2( మేజర్ న్యూస్)** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి వర్ధన్ రెడ్డి దమ్మాయి పాలెం గ్రామపంచాయతీలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించగా గ్రామస్తులు ఆయనకు బ్రహ్మ రథం పట్టారు. సర్పంచ్ సన్నారెడ్డి హారతి రెడ్డి, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాముల శ్రీనివాసులు, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని మంత్రి చేశారు. కర్పూర హారతులు ఇచ్చి పూల వర్షం కురిపించారు. పంచాయతీలోని అన్ని వీధుల్లో మంత్రి ఎన్నికలు ప్రచారం చేయగా ప్రజలు ఎంతో ఆసక్తిగా మంత్రి వెంట తిరిగారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మంత్రి ఎన్నికల ప్రచారంలో కోరగా ప్రజలు జేజేలు పలికారు. ఏ వీధికి వెళ్ళిన కాకాణిప్రభంజనం కనపడింది. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడారు. గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసే విధంగా ప్రజలు ఓట్లు వేయాలన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు విజయం చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మలిరెడ్డి సోదరులతో కోవూరు ఎమ్మెల్యే భేటీ

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలోని శాంతి నగర్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , వై.ఎస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటా రెడ్డి తో మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కోవూరుకి సంబంధించి వై.ఎస్.ఆర్.సి.పి గెలుపుకు ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , మలిరెడ్డి కోటా రెడ్డి సహాయ సహకారాలు అందించాలని ప్రసన్న కోరారు అలాగే పలు రాజకీయ అంశాలను చర్చించారు

